







నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం 12, సెప్టెంబర్, 2025








## ప్రకృతి ఇచ్చిన ఎనలేని అటవీ సంపదను ప్రతి ఒక్కరూ భాధ్యతగా కాపాడుకోవాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- అటవీ అమర వీరులకు అడవుల సంరక్షణయే నిజమైన నివాళి
- అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

వివరాలు 2లో..

ఖమ్మం, సూర్య బ్యూరో : అడవుల సంరక్షణ అటవీ అమర వీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం నందు అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అటవీ సిబ్బంది త్యాగాలను స్మరించుకుంటూ గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. అటవీ అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ పుష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు.

## తెలంగాణా సాయుధ పోరాట యోధుల త్యాగాలు చిరస్మరణీయం



- సెప్టెంబర్ 17 ప్రజాస్వామ్య హక్కులు సాధించుకున్న సుదినం
- పోరాటయోధుల త్యాంగం చిరస్థాయిగా నిలిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- నాయకులగూడెంలో ప్రారంభమైన పోరాట వారోత్సవాలు

సుజాతనగర్, సూర్య (మేజర్ న్యూస్) - నైజాం నిరంకుశపాలన అంతంకోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిగా కేంద్ర, రాష్ట్ర నయాదోపిడికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. 2వ పేజీలో...



## రోగులకు ఔషధాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- సెంట్రల్ మెడికల్ స్టోర్‌ను ఆకస్మిక తనిఖీ

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) - జిల్లా కేంద్రంలో రామవరం మాత శిశు ఆరోగ్య కేంద్రంలోని సెంట్రల్ మెడికల్ స్టోర్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టోర్‌లో నిల్వ ఉంచిన ఔషధాల లభ్యత, నాణ్యత, గడువు తేది, ఆసుపత్రులకు సరఫరా ప్రక్రియలను పరిశీలించారు. రోగులకు అవసరమయ్యే ఔషధాలు ఎల్లప్పుడూ సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గడువు ముగిసిన మందులను తక్షణమే తొలగించి రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. 2వ పేజీలో...



- మాదకద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా, ర్యాగింగ్ వ్యతిరేక అవగాహనా

## మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)- యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. గురువారం నవభారత్ లోని కేఎస్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు, జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు, యువత ఆకర్షితులు కావద్దని సూచించారు. 2వ పేజీలో...

# ప్రకృతి ఇచ్చిన ఎనలేని అటవీ సంపదను ప్రతి ఒక్కరూ బాధ్యతగా కాపాడుకోవాలి







మొదటి పేజీ తరువాయి

అమరవీరుల సంస్మరణార్థం రెండు నిమిషాల మౌనం పాటించి, అటవీ - వన్యప్రాణి రక్షణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2022లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా ఉన్న సమయంలో శ్రీనివాస్ రావు అనే అటవీ అధికారి అకాల మరణం చెందారని, వారి మరణం తనను చాలా కలిచి వేసిందని అన్నారు. కొత్తగూడెం జిల్లాలో వివిధ హోదాలలో పనిచేసే సమయంలో అటవీ పరిరక్షణ మీద అనేక సమస్యలు పరిశీలించానని అన్నారు. అడవుల సంరక్షణకు నిర్విరామంగా కృషి చేస్తున్న అటవీశాఖ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అటవీ శాఖ సిబ్బందిని కలెక్టర్ సైలెంట్ హీరోస్ గా అభివర్ణించారు. అటవీ పరిరక్షణ కోసం వీరోచితంగా రాత్రి, పగలు అటవీశాఖ సిబ్బంది పనిచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అడవులు నరుక్కుంటూ పోతే మన మనుగడ కష్టం అవుతుందని, మానవ జీవన విధానంలో చెట్లు చాలా కీలకమని అన్నారు. ఖమ్మం జిల్లా అడవులకు, వన్య ప్రాణులకు నిలయంగా ఉందని, జిల్లాలోని వన సంపద కాపాడే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుతూ ఎకో టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో అనేక చోట్ల డిజిటల్ డిటాక్స్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మన జిల్లా అటవీ సంపదను పాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఫారెస్ట్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించి అటవీ శాఖకు అవసరమైన సహాయ, సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బందికి జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ అటవీ అమరవీరుల త్యాగం మనందరికీ స్ఫూర్తి అని వారి ఆదర్శాన్ని అనుసరించి మనం ప్రకృతి%-%వన్యప్రాణులను కాపాడుకోవాలని అన్నారు. అటవీ సంరక్షణ ఒక బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు. అనంతరం అటవీ సిబ్బందికి సంరక్షణ పరికరాలు, రెయిన్ కోర్టులు, స్టిక్ గార్డ్స్ లను కలెక్టర్ పంపిణీచేశారు. జిల్లా మ్యానటరింగ్, అటవీ రక్షణలో వినియోగించే కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. సీసీ కెమెరా పనితీరు ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, అటవీ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రోగులకు ఔషధాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి



తనిఖీ సందర్భంగా సెంట్రల్ మెడికల్ స్టోర్ సిబ్బంది కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. ప్రధాన రహదారి నుండి స్టోర్‌కు వచ్చే రహదారి మరమ్మత్తులు చేయాలని, స్టోర్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మందుల నిల్వ రాకులు, బరువైన బాక్సులు ఎత్తడానికి అవసరమైన యంత్రాలను సమకూర్చాలని కోరగా స్పందించిన కలెక్టర్ అవసరమైన అన్ని సదుపాయాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.స్టోర్‌లోని ఒక హాల్ ఫ్లోరింగ్ పనులు పెండింగ్లో ఉన్న విషయాన్ని ఆయన గమనించారు. ఈ పనులను పూర్తిచేయడానికి అవసరమైన వ్యయంపై తక్షణమే నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించి, ఫ్లోరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వాడుకలోకి తేవాలని సూచించారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం దృష్ట్యా మెడికల్ స్టోర్ల సమర్థవంతమైన నిర్వహణ అత్యంత కీలకమని, అవసరమైన సదుపాయాల కల్పనలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. మందులు కొరత రాకుండా సంబంధిత అధికారులు అవసరమైన ఇండెంట్లు సకాలంలో పంపించాలి, ప్రతి రోగికి అవసరమైన ఔషధాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రతి అధికారికి, సిబ్బందికి ప్రజా ఆరోగ్యం అత్యున్నత ప్రాధాన్యతగా ఉండాలని, వైద్య రంగంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సీనియర్ ఫార్మసీ అధికారి శారద, ఫార్మసిస్ట్ అధికారి రామచందర్, సెంట్రల్ మెడికల్ స్టోర్స్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా సాయుధ పోరాట యోధుల త్యాగాలు చిరస్మరణీయం




మొదటి పేజీ తరువాయి

తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా సుజాతనగర్ మండలం, నాయకులగూడెంలో సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన అమరుడు రావి నారాయణరెడ్డి స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో అయన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్వాతంత్ర్య భారత చరిత్రలో అపూర్వమైన అధ్యాయం అని, పేద రైతుల భూదాస్య నిర్మూలన, జమీందారీ వ్యవస్థ కూల్చివేత కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన పోరాటయోధుల త్యాగాలు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఆ కాలంలో కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో వేలాది మంది రైతులు, కూలీలు, గిరిజనులు చేతిలో తుపాకీ, తాటి కోడలి, విల్లు, బాణాలు పట్టుకుని జమీందారుల దోపిడీకి ఎదిరించారని గుర్తుచేశారు. ఈ పోరాటం వల్లే వేలాది ఎకరాల భూమి పేదలకు పంచబడిందని, పల్లెల్లో గణనీయమైన సామాజిక మార్పులు చోటుచేసుకున్నాయని వివరించారు. రావి నారాయణరెడ్డి, మగ్దూం మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, బొమ్మగాని ధర్మభిక్షం, చాకలి ఐలమ్మ వంటి మహనీయ సాయుధ పోరాట యోధుల విగ్రహాలను, స్మారక కేంద్రాలను ఒకే ప్రదేశంలో ఏర్పాటు చేస్తే తెలంగాణ ప్రజలకు అది శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. అంతేకాకుండా ఈ పోరాట నాయకుల పేర్లు చిరస్థాయిగా నిలిచే విధంగా వివిధ ప్రభుత్వ పథకాలకు నామకరణం చేయాలని,పాఠ్యాంశాల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. నాటి మహత్తర పోరాటాన్ని బిజెపి హైజాక్ చేసేందుకు యత్నిస్తుందని, రాచరికానికి, నిర్బంధానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని బీజేపీ, ఎంఐఎం పరస్పరం పబ్బంగడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, సాయుధ పోరాటంలో నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో అన్ని వర్గాల వారు ప్రాణత్యాగం చేశారని బిజెపి, ఎంఐఎం గుర్తుంచుకోవాలన్నారు. కమ్యూనిస్టులు చేపట్టిన వీరోచిత పోరాటాలను తట్టుకోలేకనే నైజాం రాజు హైద్రాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన సుదినం సెప్టెంబర్ 17 అని పేర్కొన్నారు. సాయుధ పోరాట అమరులు ఆశించిన లక్ష్యాల సాధన దిశగా పోరాటాలు ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా 22 కేంద్రాల్లో వారోత్సవాలు ప్రారంభమయ్యాయని, 17న జిల్లా, రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున విలీన దినోత్సవాన్ని జరుపుతామన్నారు. మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్య దాస్రు, కందుల భాస్కర్, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వి పద్మజ, కె రత్నకుమారి, జక్కుల రాములు, తాళ్లూరి పాపారావు, అజిత్, ఎస్ విజయలక్ష్మి, నాయకులు యూసుఫ్, బోయిన విజయకుమార్, సత్యనారాయణ చారి, గుత్తుల శ్రీనివాస్, మిరియాల రాము, మూడ్ గణేష్, దండు నాగేశ్వర్ రావు, కోమారి కృష్ణ, ఈర్ల రమేష్, తాళ్లూరి ధర్మారావు, బాలు రామయ్య, శ్రీను, రమేష్, నరేష్, మెదిని లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

మొదటి పేజీ తరువాయి

గంజాయి, డ్రగ్స్ అలవాటు వలన శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత జిల్లానే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం పోలీసు శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.గంజాయి,డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు, యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత, విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని, డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. యువత ప్రవర్తనను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలన్నారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు.యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశామన్నారు. అదే విధంగా విద్యార్థులు ఎవరైనా ర్యాగింగ్ నకు పాల్పడితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరగాళ్లు ఎన్నో రకాలుగా అమాయకుల ఖాతాల్లో నుండి నగదును కాజేస్తున్నారని, ఎప్పటికప్పుడు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగియుండి తమ చుట్టుప్రక్కల వారికి కూడా అవగాహనా కల్పిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా విద్యార్థినులు సోషల్ మీడియా వినియోగించేటప్పుడు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ రావు, పాల్వంచ ఎస్సై సుమన్,కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిట్టెమ్మ దశదినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** – మండల పరిధిలోని లచ్చాపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన కాకాని చిట్టెమ్మ దశదిన కర్మ కార్యక్రమం కుటుంబ సభ్యులు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ఉద్యమ నేత, సేవ రత్న అవార్డు గ్రహీత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు పాల్గొని మృతురాలి చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ముళ్ళపూడి తో పాటు జిల్లా దిశ కమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి, స్థానిక నాయకులు తంగేళ్ల విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# గౌతం బుద్ధ సేవా సమితి ఆధ్వర్యంలో వృద్ధులకు నిత్యవసర వస్తువులు వితరణ




దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) : ఆపదలో ఉన్న వారిని మేమున్నామంటూ అక్కున చేర్చుకునే గౌతమ్ బుద్ద సేవా సమితి యువకులు మరోమారు వారి ఔదార్యం చాటుకున్నారు. మండల పరిధిలోని మల్కారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఒక నిరుపేద కుటుంబానికి చెందిన ఇరువురు వృద్ధులకు నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను స్థానిక యస్ ఐ సాయి కిషోర్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం వితరణ చేశారు. పూట గడవని పరిస్థితులలో పూట గడవక ఆకలి బాధలతో అలమటిస్తున్న వృద్ధులకు మేమున్నామంటూ ఆదుకొని ఆకలి తీర్చిన గౌతమ్ బుద్ద సేవ సమితి యువకులను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ క్రమంలోనే క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నిరుపేదకు నిత్యవసర వస్తువులతో పాటు పలు రకాల పండ్లను అందజేశారు. నిరుపేదలకు బాసటగా నిలిచిన గౌతమ్ బుద్ద సేవ సమితి సభ్యులు షేక్ అజీమ్, పాలదుగుల అబ్బులు, రొయ్యల కుమార్, ఇడ్లీ రాజు, నల్లపు సుహాసిని, రెడ్డి( సహస్ర మోటార్స్ ) సోమిరెడ్డి,సోము (జేసీబీ ) బ్యాటరీ జానీ లను పలువురు అభినందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక యస్ఐ సాయి కిషోర్ రెడ్డి కి గౌతమ్ బుద్ద సేవా సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# జేబీపీ పాల్వంచ పట్టణ అధ్యక్షునిగా నిట్ట నరసింహారావు నియామకం

### జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) – జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ)పాల్వంచ పట్టణ అధ్యక్షునిగా పట్టణంలోని ఎర్రగుంటకు చెందిన నిట్ట నరసింహ రావును నియమిస్తూ గురువారం జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కామేష్ మాటాడుతూ బహుజన రాజ్య స్థాపనకు ప్రతీ ఒక్కరూ కృషి చెయ్యాలని, 85శాతం ఉన్న బహుజనులందరూ ఏక తాటి పైకి వచ్చి రాజ్యాధికారం సాధించాలని కోరారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు నరసింహారావు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పట్టణ వ్యాప్తంగా పర్యటించి సమస్యల పరిష్కారం కోసం బూత్ స్థాయి నుండి కమిటీలు వేసి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. నరసింహారావు ఆధ్వర్యంలో 30మంది యువకులు పార్టీలో చేరారు.యెర్రా కామేష్ పార్టీ ఖండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బొల్లం రఘు, వంక వసంత్, చాణక్య, నిట్ట వరుణ్, కొలుకుల పవన్, గుడివాడ ఆదిత్య, తదితరులు ఉన్నారు.ఈ క్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షుడు నాగుల రవి కుమార్, నరసింహ రావు ను అభినందించారు.

# బహుజన బతుకమ్మ కరపత్రాల ఆవిష్కరణ



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలో బహుజన బతుకమ్మ కార్యక్రమం వివరిస్తూ కరపత్రం ఆవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమానికిప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీవిముక్తి)రాష్ట్ర కన్వీనర్ పగిడేరు అరుణక్క, రైతుకూలీ సంఘం (ఆర్ సి ఎస్ )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం హాజరై మాట్లాడుతూ ప్రకృతి విధ్వంసంచేయడమంటే ప్రజలపై యుద్ధంచేయడమేన్నారు. ప్రకృతివిధ్వంసం రద్దుచేయాలనీ, శాంతి స్వావలంబన కోసం ఈనెల 20నుండి అక్టోబర్ 3వరకు బహుజన బతుకమ్మ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈనెల 25తేదీన పాల్వంచ మండలం ఉల్వనూరు గ్రామంలో జరుగు బహుజన బతుకమ్మ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.కార్పొరేట్ సంస్థల లాభాలకోసం భారత దళారీ పాలక వర్గాలు ఊడిగం చేస్తున్నాయని, బహుజన సంస్కృతి ని ధ్వంసం చేస్తున్నాయన్నారు. సహజ సంపద దోపిడీ కోసం ఆపరేషన్ కగార్ పేర ఆదివాసుల ను హతమారుస్తుందని, అభ్యరణ్యాల పేర ఆదివాసుల అడవుల్లోనుండి వెళ్లగొట్టుతున్నారని, ఆదివాసీలునేడు పరాయికరణచెందుతున్నాడని ఆవేదన వ్యక్తం చేసారు. అడవుల్లోని క్రూర మృగాలు గ్రామాల్లోకి రావడం వల్ల ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని, కోతుల వల్ల పంటలు, నివాసాలు ధ్వంసం అవుతున్నాయన్నారు.ప్రకృతి కి మారుపేరైనా స్త్రీ రక్షణ కోసం బహుజన బతుకమ్మను ఎత్తిపడుదాం అన్నారు. గుట్టలను, గ్రామాలను ధ్వంసం చేసే కార్పొరేట్ కంపెనీ లకు వ్యతిరేకంగా పోరాడాలని, స్త్రీలపై అత్యాచారాలకు, హత్యకండా లకు, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా పూల కవాతు కొనసాగించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుకూలీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మండల యుగేందర్, పిఓడబ్ల్యు (ఎస్) నాయకురాలు వాసం రుద్ర, టియూఎఫ్ (టఫ్)రాష్ట్ర నాయకులు కొండన్న, ఆదివాసీ నాయకులు వాసం మంగయ్య దొర, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి, మహిళల అభ్యున్నతికి కృషి చేస్తా




### కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి

### వీధి దీపాల సమస్యను పరిష్కరించిన కొల్లి ఫౌండేషన్

### కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని చాతకొండ పంచాయతీ పరిధిలో వీధిదీపాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిన కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి తక్షణమే స్పందించారు.ఆమె 36 వాట్స్ ఎల్ఈడి స్ట్రీట్ లైట్స్ ను అందించేందుకు ముందుకు వచ్చారు. పాల్వంచ నుండి కొత్తగూడెం వెళ్తున్న సందర్భంలో, దర్గా దగ్గర కలిసిన గ్రామస్తులు రేగళ్ల తరహాలోనే తమ గ్రామంలో కూడా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి మహిళలకు, యువతులకు టైలరింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని కోరారు.ఇదే సమయంలో వీధి దీపాల సమస్య గురించి గ్రామపంచాయతీ సెక్రటరీ సంధ్యరాణి వివరించగా, వెంటనే స్పందించిన కల్పనా చౌదరి 10 వీధి దీపాలను (36 వాట్స్) కొల్లి ఫౌండేషన్ కోఆర్డినేటర్ రూప్లా నాయక్ ద్వారా సెక్రటరీకి అందజేశారు. గ్రామాభివృద్ధి, ముఖ్యంగా మహిళల అభ్యున్నతికి కృషి చేస్తానని కల్పనా చౌదరి హామీ ఇచ్చారు. అడిగిన వెంటనే స్పందించి విధిదీపాలు అందించినందుకు పంచాయతీ సెక్రటరీతో పాటు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# లంబాడీలపై జరుగుతున్న అసత్యా ప్రచారాలకు నిరసనగా ఆత్మగౌరవ శాంతి ర్యాలీ



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – లంబాడీల పై జరుగుతున్న అసత్య ప్రచారాలకు నిరసనగా మండల లంబాడి సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆత్మగౌరవ శాంతియూత ర్యాలీ మండల కేంద్రం నుండి మండలపల్లి క్రాస్ రోడ్డు వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా లంబాడి (బంజారాల ) తెగకు జరుగుతున్న అన్యాయానికి కుల సమస్యల పరిష్కారం కోసం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భగవాన్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మాజీ సర్పంచ్ ఆంగోతు బాలాజీ, మల్కారం మాజీ సర్పంచ్ కునుసోతురూప్ సింగ్, నాగుపల్లి మాజీ సర్పంచ్ లు ఇస్లావతు శ్రీనివాసరావు, ఇస్లావతు పెంటూ, మల్కారం మాజీ సర్పంచ్ కునసోతు చిట్టిబాబు, మాజీ ఎంపీటీసీలు వసంతరావు, భాస్కరరావు, ఆంగోతు సర్వేశ్వరరావు,లకావత్ నాగేశ్వరరావు, ఆంగోతు రవీంద్ర, లకావతు రాజారావు, లకావత్ వెంకటేశ్వరరావు, ఇస్లావత్ నాగేంద్రరావు, లోనావతు వసంతరావు, పాద్య గోపాలకృష్ణ, లకావత పుల్లయ్య,పాద్య నాగేశ్వరరావు, తదితర బంజారా సోదరులు పాల్గొన్నారు.

# యస్.సి.కార్పొరేషన్ చైర్మన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర నాయకులు



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్ )– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాదిగ జే.ఏ.సి. జిల్లా అధ్యక్షులు గద్దల రమేష్ ఇంటికి గురువారం తెలంగాణ రాష్ట్ర యస్.సి. కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం విచ్చేసారు. ఈ క్రమంలో గద్దల రమేష్ ఆధ్వర్యంలో మాదిగ జే.ఏ. సి.రాష్ట్ర నాయకులు మోదుగు జోగారావు, సిద్దెల తిరుమలరావు, దేపంగి వెంకటరమణ తదితరులు కలిసి యస్.సి. కార్పొరేషన్ చైర్మన్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతంలో జీ.ఓ.03 కొట్టివేసిన సందర్భంలో, జరగబోయే లోకల్ ఎన్నికలలో యస్.సి.వర్గీకరణ అమలు చేసి,మాదిగలకు 9% రిజర్వేషన్ అమలు విధంగా విధంగా కృషి చేయాలని నగరి ప్రీతంను కోరారు.

# పాస్ పోర్ట్ పోగొట్టుకున్న మహమ్మద్ సుల్తాన్

### తెచ్చి ఇచ్చినవారికి ప్రోత్సాహక బహుమతి అందజేత

ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) – ఇల్లందు పట్టణం నంబర్2 బస్తీకి చెందిన మహమ్మద్ మిశబుద్దీన్ కుమారుడు మహమ్మద్ సుల్తాన్ స్థానికంగా వెల్డర్ గా జీవనం సాగిస్తున్నాడు. వివరాల్లోకి వెళ్తే..మహమ్మద్ సుల్తాన్ 2024 ఆగస్ట్ 18న తన పాస్ పోర్టును ఇల్లందు పట్టణంలోని గోవింద్ సెంటర్లో జిరాక్స్ తీయించుకునేందుకు వెళ్లిన క్రమంలో పోగొట్టుకున్నారు. ఇల్లందు పట్టణం నంబర్ 2 బస్తీకి చెందిన మహమ్మద్ సుల్తాన్ అనే నేను గతంలో పాల్వంచలో ఉండటంతో తన పాస్ పోర్ట్ చిరునామాలో పాల్వంచ ఉంటుందని కానీ ప్రస్తుతం తాను ఇక్కడే ఇల్లందులోని 1-1-200 ఇంటి నంబర్లోని తనస్వంత ఇంటిలోనే కుటుంబంతో కలిసి నివాసిస్తున్నానని కావున తన పాస్ పోర్ట్ ఎవరికైనా దొరికితే 9515450686 నంబర్ కాల్ చేసి తనకు తెలియజేయాలని తన పాస్ పోర్ట్ అందజేసినవారికి నగదు బహుమతి అందజేస్తానని ఈ సందర్భంగా మహమ్మద్ సుల్తాన్ ఓ ప్రకటనలో తెలిపారు.

# పదవి లేకున్నా ప్రజాసేవలోనే

### 19వార్డులో సమస్యల పరిష్కారమే ధ్యేయం

### మాజీ కౌన్సిలర్ పత్తి స్వప్న



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పత్తి స్వప్న తన పదవికాలం ముగిసినా కూడా వార్డుప్రజలు తనదృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తు నిజమైన ప్రజానాయకురాలిగా మన్ననలు పొందుతున్నారు. ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అండదండలతో మున్సిపల్ కమీషనర్, సిబ్బంది సహాయసహకారాలతో వార్డు ప్రజలకోసం మాజీ కౌన్సిలర్ పత్తి స్వప్న నిరంతరం కృషిచేస్తూ వస్తున్నారు. ఈ మేరకు గురువారం 19వ వార్డులో ప్రజలు తనదృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను పత్తిస్వప్న దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. నిత్యం పారిశుద్ధ్య పనులు చేయిస్తూ వార్డుప్రజల్లో మమేకమై ఉంటున్నటువంటి పత్తి స్వప్నకి వార్డుప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డుప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శి సస్పెన్షన్



**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -** మండలపరిధిలోని తడికలపూడి గ్రామపంచాయతీ కార్యదర్శి ఓర్సు గోపాలకృష్ణ సస్పెన్షన్ కు గురయ్యారు. గత నెలలో నకిలీ మద్యం తయారీ రవాణా చేస్తూ మహబూబాబాద్ పోలీసులకు పట్టుబడి అరెస్టై జైలుకెళ్ళిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మండల అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సదరు కార్యదర్శులు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# స్త్రీ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వలస ఆదివాసీలకు దుస్తుల పంపిణీ





**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని మందెరికలపాడు గ్రామంలో స్త్రీ శక్తి ఫౌండేషన్ సభ్యులు యం ఉమా, ప్రియా ఆధ్వర్యంలో వలస ఆదివాసి పేదలకు దుస్తులు, నిత్యవసర సరుకులను గురువారం పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, రైతు సంఘం మండల అధ్యక్షులు కొంగర అప్పారావు పాల్గొన్నారు.

# జిల్లా సైబర్ క్రైమ్స్ కో–ఆర్డినేషన్ సెంటర్ డిఎస్పీగా అశోక్




**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైబర్ క్రైమ్స్ కో–ఆర్డినేషన్ సెంటర్ డిఎస్పీగా అశోక్ గురువారం బాధ్యత తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎస్పీ రోహిత్ రాజును గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.

# పూలతోట సాగుచేసే రైతులకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తోంది



బంతి పూల తోటను పరిశీలించిన జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి జంగా కిషోర్

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-** మండలంలోని రైతులు సాగుచేస్తున్న బంతిపూల తోటలను గురువారం భద్రాద్రి జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమల శాఖ అధికారి జంగా కిషోర్ పరిశీలించారు.అనంతరం పూలతోట సాగుచేస్తున్న రైతులతో మాట్లాడారు.ప్రభుత్వం పూలతోట సాగును ప్రోత్సాహించేందుకు సహకరిస్తుందని,సాగు చేసే రైతులకు ఎకరాకు రూ 8 వేలను రాయితీని రైతుల బ్యాంక్ ఖాతాలో ఉద్యాన వన శాఖ జమ చేస్తుందని తెలిపారు.బంతిపూలు ఎకరాకు 5,6 టన్నుల దిగుబడి వస్తుందని,ప్రస్తుతం కేజీ బంతిపూలు రూ 60 నుంచి 70 ధర పలుకుతొందని, పండుగల సమయంలో రూ 110 నుంచి 150 ల ధర విక్రయించవచ్చని పేర్కొన్నారు. పూలతోట సాగుతో రైతు ఎకరాకు రూ లక్ష నుంచి లక్షా యాభై వేల ఆదాయం పొందవచ్చని తెలిపారు.ఉద్యాన వన శాఖ అందిస్తున్న ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనే రైతులు స్థానిక ఉద్యాన విస్తీర్ణ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.దరఖాస్తు చేసుకునే రైతులు దరఖాస్తు పత్రం,పట్టాదారు పాసు పుస్తకం,ఆధార్,బ్యాంక్ పుస్తకం, రైతు పాస్ ఫోటోలు 2, వివరాలను జతపరచి మండల ఉద్యాన విస్తరణ అధికారికి ఇవ్వాలని జిల్లా అధికారి కిషోర్ సూచించారు.ఈ కార్యక్రమంలో స్కిప్పర్ మెట్జర్ ఇండియా ఎల్ఎల్ పి డ్రిప్ కంపెనీ భద్రాద్రి జిల్లా ప్రతినిధి ఎస్కె ఖాసీం,స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ప్రాణాలకు తెగించి నీళ్లలో ఈదుకుంటూ వెళ్లి విద్యుత్ పునరుద్ధరణ



### విద్యుత్ సిబ్బంది సాహసాన్ని అభినందించిన ఎస్.ఈ, ఏఈ

### 15 అడుగుల నీటి లోతులో ఉన్న విద్యుత్ స్తంభంపై మరమత్తులు





**చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని మద్దుకూరు ప్రాజెక్టులో చంద్రుగొండ సెక్షన్ 1 చంద్రుగొండ ఎస్ఎస్, మద్దుకూరు ఎస్ఎస్ మధ్య 33 కేవీ స్టాండ్ బై ఫీడర్‌లో ఇన్సులేటర్ విఫలమైంది. దీంతో మండలంలో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ఇప్పటికే అధిక వర్షాలతో ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండు కుండ గా మారింది. దీంతో విద్యుత్ స్తంభం 15 అడుగుల మేర నీటితో నిండి పోయింది. అయినా కూడా తమ ఆపదను లెక్క చేయకుండా విద్యుత్ శాఖ సిబ్బంది సాహసాన్ని ప్రదర్శించి 15 అడుగుల నీటిలో ఈదుకుంటూ వెళ్లి విద్యుత్ సమస్యను పరిష్కరించి సరఫరాను పునరుద్ధరించారు. ప్రమాదం అని తెలిసిన కూడా ప్రజలకు ఇబ్బందులు కలగకూడదన్న సంకల్పంతో సబ్ ఇంజనీర్ నితిన్ రెడ్డి, లైన్ మెన్ సతీష్, లైన్ ఇన్స్పెక్టర్ తులసీరామ్, అసిస్టెంట్ లైన్మెన్ జీవన్, హెల్పర్స్ ప్రసాద్, తన్వీర్, సహా ఇతర సిబ్బంది ప్రాణాలకు తెగించి ప్రాజెక్టులో ఈదుకుంటూ స్తంభం వద్దకు చేరుకున్నారు. కరెంటు స్తంభంపైకి ఎక్కి మరమ్మతులు పూర్తి చేసారు. సిబ్బంది చేసిన సాహసానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్.సి మహేందర్, ఏఈ ఎంఎల్ నర్సింహారావు, ఇతర అధికారులు, స్థానిక మండల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, విద్యుత్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక వైద్య శిబిరం






**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో ప్రపంచ బధిరుల దినోత్సవం సందర్భంగ బాబు క్యాంప్, కొత్తగూడెం లో ఉన్న భవిత సెంటర్ లో మూగ, చెవిటి పిల్లలకు గురువారం ప్రత్యేక వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగ పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏం. రాజేందర్ మాట్లాడుతు వైకల్యం అనేది ఒక ఘటన మాత్రమే కానీ సమస్య కాదు అనే విషయం పట్ల సమాజాన్ని చైతన్య పరచవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. లక్ష్యాన్ని సాధించడంలో, ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో వైకల్యం అడ్డురాదని తెలిపారు.దివ్యాంగులకు ప్రత్యేక చట్టం ఉందని అందులో వారికి ఉండాల్సిన హక్కులను పొందుపరిచారని తెలిపారు. అంగవైకల్యం వారికి శాపం కాదని ప్రభుత్వం వారికి కావలసిన కనీస సౌకర్యాలను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగ న్యాయమూర్తి తెలిపారు. దివ్యాంగులు స్వతంత్రంగా జీవించడానికి కావలసిన అన్ని సహాయ సహకారాలు తల్లిదండ్రులు అందించేలా చూడాలని, అలా స్వతంత్రంగా జీవించగలిగి నప్పుడు వారిలో ఆత్మవిశ్వాసం అలవడుతుందన్నారు.ముగ్గురు బదిరి పిల్లలకు వినికిడి పరికరంను డిస్టిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సహాయంతో న్యాయమూర్తి పిల్లలకు ఇచ్చారు. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఇ .ఎన్.టీ స్పెషలిస్ట్ డాక్టర్ షఫీన్, మెడికల్ ఆఫీసర్, స్టాఫ్ నర్స్ పిల్లలకు వైద్య సదుపాయం ను అందించారు. ఈ కార్యక్రమంలో డి ఎం ఎం హెచ్ జయలక్ష్మి, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ స్వర్ణలత లేనిన, ఎంఈఓ బాలాజీ, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, భవిత సెంటర్ సిబ్బంది, స్టాఫ్ నర్స్ మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి మాంత్రికుడు జారే ఆదినారాయణుడు











అశ్వరావుపేట నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా చేస్తాం : ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వారావుపేట స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ మండల వ్యాప్తంగా గురువారం విస్తృతంగా పర్యటించారు. అనంతరం అశ్వరావుపేట క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. మండల వ్యాప్తంగా పలు కార్యక్రమాల శంకుస్థాపనలో పాల్గొన్నట్లుగా ఆయన తెలియజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులు,ఎల్ఓసిలు జారీ చేసినట్లు,అదేవిధంగా రూ 6లక్షల 45వేలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందేసినట్లు తెలిపారు. గాండ్లగూడెం నుండి చెన్నాపురం రూ 5 కోట్ల 25 లక్షల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణం, నారవారిగూడెం పాఠశాలలో టాయిలెట్ ల , అదేవిధంగా దమ్మపేట మండలం పట్వారిగూడెం నుండి పాకలగూడెం గ్రామానికి రూ 2 కోట్ల 22 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణం, మొద్దుల గూడెం నుండి రెడ్యాలపాడు బీటీ రోడ్డు రూ కోటి 93 లక్షలు, ములకలపల్లి మండలం పాత జిల్లేల గూడెం నుండి వాగోడుగూడెం హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు రూ కోటి 69 లక్షలు, పాత జిల్లెల గూడెం టు మోతుగూడెం రూ కోటి 4లక్షల వ్యయంతో నిర్మించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా చంద్రుగొండ మండలం సీతయ్య గూడెం పలు బిటి రోడ్లు నిర్మిస్తున్నట్లు, విస్తారంగా కురుస్తున్న వర్షాలు వలన ఏమైనా పంట పొలాలకు వెళ్లే రోడ్లు, గ్రావెల్ రోడ్లు, కల్వర్టులు మరమ్మత్తులకు గురైన ఎడల వాటి పునర్నిర్మాణానికి రూ 3 కోట్లతో నిర్మించనున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, సీనియర్ నాయకులు వీరభద్రరావు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లపాడు రైతులకు యూరియా కష్టాలు..?

**బోనకల్, సూర్య(మేజర్ న్యూస్):**
మండలంలోని ఆళ్లపాడు గ్రామ రైతులకు యూరియా సక్రమంగా అందడం లేదని ఆ గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రావినూతల సొసైటీ పరిధిలో ఈ గ్రామం ఉంది. ఈ రైతులు అత్యధికంగా వరి, పత్తి పంటలను రైతులు సాగు చేశారు. యూరియా అవసరం ఎక్కువగా ఉండటంతో 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న సొసైటీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నామన్నారు. తమ గ్రామానికి రావాల్సిన కోటా ప్రకారం తమకి యూరియాను అందించాలని రైతులు కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధుల దృష్ట్యా వైద్య శిబిరాలు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
సీజనల్ వ్యాధుల దృష్ట్యా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది గురువారం మండలంలో ఆయా గ్రామాలలో వైద్య శిబిరాలు, ఎన్సీడీ క్యాంపులు నిర్వహించారు. బోనకల్, రావినూతల, జానకీపురం, లక్ష్మీపురం, రాపల్లి, కలకోట, ముష్టికుంట్ల గ్రామాలలో ఈ క్యాంపు నిర్వహించారు. అవసరమైన వారికి బీపీ, షుగర్ మందులను పంపిణీ చేశారు. శిబిరాలలోనే జ్వర బాధితులకు డెంగ్యూ, మలేరియా పరీక్షలు చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ప్రియాంక, డాక్టర్ కావ్య, డాక్టర్ రవళి ,హెల్త్ సూపర్వైజర్ స్వర్ణమార్తా, శోభారాణి, ఏ సాయి లక్ష్మీ, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వన మహోత్సవంను విజయవంతం చేయాలి

**-ఇందిరమ్మ ఇళ్ల ను శర వేగంగా పూర్తి చేయాలి**
**-ఎంపీడీవో. యం. యర్రయ్య.**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
వన మహోత్సవం కార్యక్రమం ను విజయవంతంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు.మండలం లోని బుద్దారం-రాయగూడెం రహదారి వెంట వన మహోత్సవంలో భాగంగా నాటుతున్న మొక్కలను పరిశీలించారు.అనంతరం కొంగర,కట్టుకాచారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల ను పరిశీలించారు. లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇళ్ల ను శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యం ను నెరవేర్చేందుకు లబ్ధిదారులు వేగవంతంగా చేపట్టాలని అన్నారు. గ్రామాలలో రహదారి కి ఇరువైపులా మొక్కలను నాటాలని సూచించారు. నాటిన ప్రతీ మొక్క కు కంచెను ఏర్పాటు చేయాలని సూచించారు. వాటి రక్షణ విషయంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పారిశుద్ధ్యం పనులు యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని ఆదేశించారు.సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ టిఏ గోపి,క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు

**-ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో**
**-ఈనెల 15వ తారీకు తహశీల్దార్ కార్యాలయం ముట్టడి**
**-ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తాళ్ల సురేష్ మాదిగ**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మహా జననేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి,విహెచ్పిఎస్, సిహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో ఈనెల 15 న ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడి విజయవంతం చేయాలని నేలకొండపల్లి మండల ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మండల ఇంచార్జ్ తోళ్ల సురేష్ మాదిగ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రభుత్వం ఏర్పడగానే పెన్షన్ పెంచుతామని వికలాంగులు, వృద్ధులకు, వితంతు వులకు, ఒంటరి మహిళలకు మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. పెన్షన్ పెంచాలని ఈనెల 15వ తారీకు న ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా నేలకొండపల్లిలో జరుగుతున్న కార్యక్రమానికి వృద్ధులు, వితంతువులు, వికలాంగులు,పెన్షన్ దారులు,ఒంటరి మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పొట్ట పింజర బాలస్వామి మాదిగ,తోళ్ల వెంకన్న మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాయబారపు గురవయ్య మాదిగ,ఎంఎస్పి మండల నాయకులు చారి శ్రీను మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు మారేపల్లి రామదాసు మాదిగ,ఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి టౌన్ అధ్యక్షులు గుండెపొంగు శ్రీకాంత్ మాదిగ,కుక్కల లక్ష్మి మాదిగ,చారి తదితరులుపాల్గొన్నారు.

# చరిత్రను వక్రీకరిస్తే జాతి క్షమించదు

**-తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మహోత్తర ఘట్టం**
**-సాయుధ పోరాట వారోత్సవాలను ప్రారంభించిన బాగం**






**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
చరిత్రను వక్రీకరిస్తే తెలంగాణ జాతి క్షమించదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. తెలంగాణ పోరాటాన్ని మతపరమైన పోరాటంగా చిత్రీకరించేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, తెలంగాణ పోరాటంలో బిజెపికి ఎటువంటి పాత్ర లేదని స్పష్టం చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ప్రారంభ సందర్భంగా గురువారం పాత బస్టాండ్ సమీపంలోని సాయుధ పోరాటయోధుడు, సిపిఐ అగ్ర నాయకులు నల్లమల గిరిప్రసాద్ విగ్రహానికి పూలమాలలు -వేసి వార్షికోత్సవాలను హేమంతరావు ప్రారంభించారు. పార్టీ పతాకాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి - ఆవిష్కరించారు. యర్రాబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాగం హేమంతరావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత -నిజాం స్వాతంత్ర రాజుగా ప్రకటించుకున్న తర్వాత రావి నారాయణరెడ్డి, ముగ్దుం మోహినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి 1947 సెప్టెంబర్ 11న సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని తెలిపారు. నిజాం రక్కసి పాలనకు వ్యతిరేకంగా సాగిన మహోత్తర పోరాటంలో సామాన్యులు సాయుధులై పోరాడారని హేమంతరావు తెలిపారు. నాలుగున్నర వేల మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అమరులయ్యారన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన ఈ పోరాటంలో అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారని సాయుధ పోరుకు పిలుపు నిచ్చిన వారిలో మగ్దుం -మోహినుద్దీన్ కూడా ఉన్నారని హేమంతరావు తెలిపారు. కమ్యూనిస్టుల పోరాటం లేకుంటే భారతదేశపు నడిబొడ్డున తెలంగాణ మరో కాశ్మీర్ -రగులుతూనే ఉండేదన్నారు. తెలంగాణకు సంబంధించి సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలన్న విషయంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకే - వైఖరితో ఉండటం దురదృష్టకరమన్నారు. నాటి సాయుధ పోరాట ఘట్టాలను నేటి తరానికి తెలియజేసేందుకు వారోత్సవాలను -నిర్వహిస్తున్నట్లు హేమంతరావు తెలిపారు. దేశంలో నెలకొన్న ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలను తెలంగాణ పోరాట స్ఫూర్తితో కొనసాగిస్తామన్నారు. కార్యక్రమానికి ముందు అంబేద్కర్ సెంటర్ నుంచి పాత బస్టాండ్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, నగర కార్యదర్శి ఎస్కే జానిమియా, కొండపర్తి గోవిందరావు, కార్పొరేటర్ బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, రావి - శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, మిడికంటి వెంకటరెడ్డి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా సమితి -సభ్యులు వరదా నర్సింహారావు, తాటి నిర్మల, బోడా వీరన్న, ఎస్ కె సైదా, మోహన్రావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-డిసెంబర్ చివరి నాటికి అంగన్వాడీ కేంద్రాలు, జిపి బిల్డింగ్స్ పూర్తి

-సాచురేషన్ పద్దతిలో అంగన్వాడీ కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పన

-జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):** జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇరిగేషన్, పంచాయతీ రాజ్ , ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, ట్రైబల్ వెల్ఫేర్, మున్సిపాలిటీ, వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి కావడం చాలా కీలకమని, పనులు ఆలస్యం కావడం వల్ల నిర్మాణ ఖర్చులు పెరిగి ప్రభుత్వంపై భారం పడుతుందని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి పనులపై క్షేత్ర స్థాయిలో చిన్న, చిన్న సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. జిల్లాకు మంజూరైన 41 అంగన్వాడీ కేంద్రాల్లో 40, 101 గ్రామ పంచాయతీ భవనాల్లో 70 నిర్మాణంలో ఉన్నాయని, 30 జిపి బిల్డింగ్స్, 1 అంగన్వాడీ కేంద్రం నిర్మాణం పూర్తయిందని, పెండింగ్ పనులు వేగవంతం చేస్తూ డిసెంబర్ చివరి నాటికి జిపి బిల్డింగ్స్, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 11 కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ లలో 5 పూర్తి చేశామని, 4 నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాకపోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చూడాలని, ఫైల్ క్లియర్ చేసి త్వరగా టెండర్లు పిలవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మేర టాయిలెట్స్ నిర్మాణ పనులు ఉపాధి హామీ క్రింద ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రస్తుతం సొంత భవనాలలో ఉన్న 940 అంగన్వాడి కేంద్రాలలో త్రాగు నీటి సరఫరా, టాయిలెట్ బ్లాక్స్ మొదలగు మౌళిక వసతుల కల్పన పనులు ఈ.జి.ఎస్. ద్వారా సాచురేషన్ పద్దతిలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.

రఘునాథపాలెం మండలంలో మంజూరైన చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, అక్కడ విద్యుత్ స్తంభాలు, లైన్స్ తరలింపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి, మధిర, పాలేరు మొదలగు ప్రాంతాలలో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలు పరిశీలించి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఖమ్మం నగరం పరిధిలో ఆర్ అండ్ బీ రోడ్ల నిర్వహణ, మరమ్మత్తు పనులు కార్పోరేషన్ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో చాలా కాలం నుంచి పనులు గ్రౌండ్ కాకుండా ఉన్న వాటిని రద్దు చేయాలని అన్నారు.



ఆర్ అండ్ బి శాఖ పెండింగ్ పనులపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ అభివృద్ధి పనులపై అసిస్టెంట్ ఇంజనీర్లతో రెగ్యులర్ గా సమీక్ష నిర్వహించాలని, పనులు వేగవంతంగా జరిగితే సంబంధిత మంత్రులను సంప్రదించి బిల్లుల చెల్లింపులు పూర్తి అయ్యేలా కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. 50 సబ్ సెంటర్ పనుల్లో 38 పూర్తి చేశామని, వచ్చే నెల రోజుల వ్యవధిలో పెండింగ్ 12 సబ్ సెంటర్ పనులు పూర్తి చేసి వైద్య శాఖకు అప్పగించాలని అన్నారు. సిడిపి, ఎస్.డి.ఎఫ్, ఎంపి ల్యాడ్స్ క్రింద గతంలో మంజూరు చేసి గ్రౌండ్ కాని పనులను రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 80 శాతం పూర్తయిన అభివృద్ధి పనులపై దృష్టి పెట్టి



త్వరగా పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. అభివృద్ధి పనుల బిల్లులు సమర్పించే సమయంలో ఇసుక చలాన్ తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఎం.ఐ.డి.సి. క్రింద చేపట్టిన ఖమ్మం జనరల్ ఆసుపత్రి టాయిలెట్ బ్లాక్స్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి. క్రింద చేపట్టిన పనుల పురోగతిపై సమీక్షించి పలు సూచనలు చేశారు. టేకులపల్లి డైట్ కాలేజీ నిర్మాణ పనులు 70 శాతం పూర్తయ్యాయని, వీటికి అవసరమైన సవరణ అంచనా ఆమోదింపచేసుకొని మార్చి 2026 నాటికి పనులు పూర్తి కావాలని అన్నారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించి అక్టోబర్ తర్వాత చెక్ డ్యాం పనులు ప్రారంభించాలని అన్నారు. పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ సర్వే త్వరగా పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ సంబంధించి జీపి బిల్డింగ్స్ భూ సమస్య ఉన్నట్లయితే అక్కడ రద్దు చేసి మరో చోట ప్రతిపాదనలు అందించాలని అన్నారు. రఘునాథ పాలెం మండలంలో చేపట్టిన ఎస్టి హాస్టల్ 90 శాతం పూర్తయిందని, వీటి పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఓ ఏ. శ్రీనివాస్, డిఆర్డీవో సన్యాసయ్య, డిడబ్ల్యుఓ రాంగోపాల్ రెడ్డి, ఎస్ఇ లు యాకోబు, వెంకట్ రెడ్డి, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి., ఇరిగేషన్, మునిసిపల్, మిషన్ భగీరథ, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్




**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిర్వహణను పరిశీలించెందుకు ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి, ట్రాఫిక్ నిర్వహణలో ఉన్న సవాళ్లను మరియు అవకాశాలను గురించి చర్చించారు. ముఖ్యంగా నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడానికి మరియు ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి కృషి చేయాలని అన్నారు. రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ సిబ్బందిని అధనంగా నియమించాలని అన్నారు. ముఖ్యంగా నిత్యం ప్రజల మధ్య వుండి బాధ్యతలు నిర్వహించే ట్రాఫిక్ పోలీసులు ప్రజలతో వివాదాలకు పోకుండా మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని అన్నారు. అదేవిదంగా ఎంఫోర్సమెంట్ పై దృష్టి పెట్టాలని అదేశించారు. బాడీవార్మ్ కెమెరాలు ఉపయెగించాలని సూచించారు. సిసిటివి కెమెరాల విస్తరణ, ట్రాఫిక్ సమస్య, సంఘటన సమయంలో ప్రతిస్పందన, జరిమానాల వసూలు, ట్రాఫిక్ పరికరాలపై సమీక్ష జరిపారు. అదేవిదంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా వ్యక్తిగత సంస్థలు మరియు మునిసిపల్ కార్పొరేషన్ అధికారుల సమన్వయంతో సరైన పార్కింగ్ స్థలాలను గుర్తించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాల పార్కింగ్ మరియు నిర్వహణను పరిశీలించారు. ఇది కాకుండా, ఇతర ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులపై చర్చించారు.

## వేదుళ్ల చెరువు గ్రామంలో పేకాట స్థావరాలపై దాడి

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**




తిరుమలాయపాలెం మండలం వెదుళ్ల చెరువు గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా ఓ నివాస గృహంలో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో టాస్కోర్స్ ఎస్సై రఘు తిరుమలయపాలెం ఎస్సై జగదీష్ తమ సిబ్బందితో మెరుపు దాడి చేసి సుమారుగా ఎనిమిది మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు వీరితోపాటు ఒక కారు మూడు ద్విచక్ర వాహనాలు 30,500 నగదును స్వాధీనం చేసుకున్నారు వీటితోపాటు మూడు బైకులు 8 సెల్ ఫోన్లు ఒక కారును, స్వాధీనం చేసుకున్నారు వీరి పేర్లు వేగినాటి వెంకట్రావు మల్లీ డి సత్తిరెడ్డి గుగులోతు విష్ణు ఎస్.కె రహీం గుగులోతు లక్ష్మ ఎస్ కే యాకూబ్ పాషా గుగులోతు గమ్య దస్తగిరి అని 8 మంది నిందితులను టాస్కోర్స్ ఎస్సై మరియు తిరుమలయపాలెం ఎస్సై చాకచక్యంగా వీరిని పట్టుకున్నారు వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## బిసీలకు రిజర్వేషన్ పట్ల హర్షం..

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



బీసీ 42 % రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఆమోదం చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు హర్షం వ్యక్తం చేసారు..స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు అవుతున్న సందర్భంగా రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఏ రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలియచేసిన శెట్టి రంగారావు.. రానున్న కాలంలో బిసీ లందరు ఐక్యంగా వుండి ఈ రిజర్వేషన్ లను వుపయోగించుకోవాలని కోరారు..

## నేడు కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయండి

-సిపిఎం ఖానాపురం హవేలీ కార్యదర్శి

- దొంగల తిరుపతిరావు




**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

సెప్టెంబర్ 12 ఖమ్మం నగరం ఖానాపురం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభను సాయంత్రం ఐదు గంటలకు కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణ భవన్ సిపిఎం ఖానాపురం హవేలి పార్టీ ఆఫీసులో ఉంటుందని ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పార్టీ కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శులు సానుభూతిపరులు తప్పకుండా హాజరై కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని జయప్రదం చేయాలని హవేలీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వైరా అధ్యక్ష కార్యదర్శులుగా:-చల్లా కృష్ణారావు

### -జయశంకర్ నియామకం





**వైరా సూర్య ఆర్సిఃు**

వైరా మండల పరిధి వైరా పెన్షనర్స్ భవనములో 10. 9 2025 గురువారంసాయంత్రం వైరా మండల శాఖ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయనైనది . ఈ సమావేశానికి మండల శాఖ అధ్యక్షులుపై డిపల్లిసత్యనారాయణ, అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శిటీవీ కృష్ణయ్య సూరి, కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. అనంతరం వైరా మండల కమిటీ నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా చల్లా కృష్ణారావు,మాచర్ల జయశంకర్ కోశాధికారిగా సామినేని వెంకటేశ్వరరావుసంయుక్త కార్యదర్శిగా షేక్ వలీజాన్ ఉపాధ్యక్షులుగా ఎన్ పెంటయ్య మహిళా ఉపాధ్యక్షురాలుగా శ్రీమతికే.సరస్వతికార్యదర్శులుగా జి సుబ్బయ్య. సి హెచ్ ఎస్ వి ప్రసాద్.మహిళా కార్యదర్శిగా కొల్లిపర శారదా దేవి.జిల్లా కౌన్సిలర్లుగా సూతకాని ప్రసాద్ జీవీ కృష్ణారావు. పొన్నం నరసింహారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మధిర మండల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ మందయ్య.తల్లాడ మండల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం లక్ష్మయ్య ఎన్నికలప్రక్రియ నునిర్వహించారు.

అనంతరం పదవీ ప్రమాణ స్వీకారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు చల్లా కృష్ణారావు మాచర్ల జయశంకర్ లు మాట్లాడుతూ మాపై ఎంతో నమ్మకంతో మమ్మలను ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ,పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర జిల్లా శాఖల పిలుపుమేరకు పోరాట కార్యక్రమాలకు సంసిద్ధులుగా ఉంటా మని, పెన్షనర్లపట్లపాలకులు నిర్లక్ష్య ధోరణిఅవలంబిస్తున్నారని, ఇందుకు వ్యతిరేకంగా రానున్న కాలంలో చేపట్టబోయే దశల వారి పోరాట కార్యక్రమాలలో పాల్గొనడానికి సంసిద్ధులుగా ఉంటామని తెలియజేశారు.

## దర్జాగా మట్టి అక్రమ తోలకాలు... ప్రభుత్వ ఖజానాకు గండి

### -అధికారుల ఉదాసీన దోరణి...అక్రమార్కులకు వరం

### -వరుస ఫిర్యాదులతో క్వారీలను పరిశీలించిన అధికారులు

### -ముందస్తు సమాచారంతో లకదారులు అప్రమత్తం

**బోనకల్, సూర్య ( మేజర్ న్యూస్):**

మట్టి బంగారంగా మారింది. ఇళ్ల నిర్మాణాలతో పాటు రియల్ ఎస్టేట్, రోడ్లు, తదితర అభివృద్ధి పనులకు గ్రావెల్ ఎంతగానో అవసరం ఉంది. మట్టి తోలకాలు జరపాలంటే రెవిన్యూ, మైనింగ్ అధికారులకు సంబంధిత భూముల వివరాలతో దరఖాస్తులు చేసుకోవాలి. రైతుల పంటలు, భూగర్భజలాలు, ప్రకృతి వనరులకు నష్టం కలగకుండా నిబంధనలను పాటిస్తూ అధికారులు తనిఖీలు చేసిన తరువాత గుర్తించిన భూములకు మాత్రమే అనుమతులు ఇస్తారు. తవ్వకాలకు సంబందించి నిర్దేశించిన కొలతల ప్రకారం డీడీలు చెల్లించి తోలకాలు జరపాల్సి ఉంటుంది. కాని అవేమి లేకుండానే రాత్రింబవళ్లు దర్జాగా అక్రమ మార్గంలో మట్టి తోలకాలను జరుపుతున్నారు. దీంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతుంది.



**-అధికారుల ఉదాసీన దోరణి... అక్రమార్కులకు వరం**

మండలంలో లక్ష్మీపురం, చిరునోముల రెవిన్యూ పరిధిలో మట్టి క్వారీలు ఉన్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండానే గత నెల రోజులుగా ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు. ఎక్కువ ట్రిప్పులు వేసేందుకు గానూ రోడ్ల పై అధిక లోడ్, అతి వేగంగా ట్రాక్టర్లు నడుపుతుండటంతో ప్రజల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంది. దూరాన్ని బట్టి ఒక్కొక్క ట్రిప్పు మట్టికి రూ.2300 వరకు వసూలు చేస్తున్నారు. మట్టి తోలకాలకు సంబందించి అధికారులు ఉదాసీన దోరణితో ఉండటం అక్రమార్కులకు వరంగా మారింది



ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అక్రమార్కులు మట్టిని దర్జాగా అమ్మేస్తున్నారు.



**-వరుస ఫిర్యాదులతో కదిలిన రెవిన్యూ, మైనింగ్ అధికారులు**

అక్రమ మట్టి తోలకాలకు సంబందించి గ్రామల్లో ప్రజలు జిల్లా అధికారులకు వరుస ఫిర్యాదులు చేస్తుండటంతో గురువారం రెవిన్యూ, మైనింగ్ అధికారులు లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలోని మట్టి క్వారీని పరిశీలించారు. అప్పటికే అధికారులు రాకను పసిగట్టిన అక్రమార్కులు అక్కడి నుండి వెళ్లిపోయారు. క్వారీల వద్ద మట్టితో తోలకాలు జరిపే యంత్రాలను గుర్తించిన అధికారులు వాటికి పంచనామా నిర్వహించారు. ఎంత జరిగినా మట్టి తోలకాల జోరు మాత్రం ఆగదని మండలంలో బహిరంగంగానే చర్చ జరుగుతోంది. అధికారులు పూర్తిస్థాయిలోనే ఉక్కు పాదం మోపితేనే అంతిమంగా ఈ మట్టి తోలకాలు ఆగుతాయనే చర్చ సాగుతోంది.

## 14న 'విత్తనం నుండి మహావృక్షంగా వనజీవి జీవితం' పుస్తకావిష్కరణ

### -ముఖ్య అతిథిగా హాజరు కానున్న జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

వర్ధమాన రచయిత నరేష్ జిల్లా రచించిన 'విత్తనం నుండి మహావృక్షంగా వనజీవి జీవితం' పుస్తకావిష్కరణ, పరిచయ సభ ఈ నెల 14న ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఖమ్మంలోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్‌లో జరుగుతుందని అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వనజీవి రామయ్య జీవిత చరిను నరేష్ జిల్లా పుస్తకంగా మలిచినట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ కవి, కాళోజీ అవార్డు గ్రహీత డాక్టర్ సీతారాం పరిచయం చేయనున్నట్లు తెలిపారు. ప్రముఖ రచయిత, విమర్శకులు సైదులు ఐనాల, ప్రముఖ రచయిత్రి పురిమళ్ల సునంద, ప్రముఖ సామాజిక వేత్త కడవెంటి వేణుగోపాల్, ప్రముఖ రచయిత వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ, ప్రముఖ కవి నయీమ్ పాషా, ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ కరెస్పాండెంట్ ఎం.డి జాఫర్ మతీన్, వనజీవి రామయ్య సతీమణి జానకమ్మ పాల్గొనున్నట్లు తెలిపారు. జిల్లాలోని కవులు, రచయితలు, సాహితీవేత్తలు, సాహిత్యాభిలాషులు, సాహిత్య పోషకులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## రేషన్ దుకాణాలను డీసీఎస్ఓ ఆకస్మిక తనిఖీ

### - రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

### - టిసిఎస్ఓ చందన్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించినా.. విక్రయించిన చట్టపరమైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి చందన్ హెచ్చరించారు. గురువారం పెనుబల్లి మండలంలోని వియం బంజర్, పెనుబల్లి, గౌరారం, ఏరుగట్ల, ఇతర గ్రామాలలో రేషన్ షాపులను డీసీఎస్ఓ ఆకస్మిక ఆకస్మిక తనిఖీ చేపట్టారు. మండలంలోని పలు రేషన్ దుకాలను సందర్శించి బియ్యం నిల్వల వివరాల రికార్డులను పరిశీలించారు. స్టాక్ రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేసి నివేదికను సిద్ధంగా ఉంచాలని డీలర్లకు సూచించారు. దుకాణాలను శుభ్రంగా ఉంచాలని తూనికలో కచ్చితత్వం పాటించాలని ఆదేశించారు. రేషన్ బియ్యాన్ని అమ్మిన కొనుగోలు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేషన్ షాపుల డీలర్లకు శాఖపరమైన సూచనలు, ఆదేశాలను జారీ చేశారు. రేషన్ దుకాణాల తనిఖీలలో ఆర్ఐ లు కిరణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడులో పర్యటించిన రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం

**-దళిత బంధు పథకం లబ్ధిదారుల షాపుల తనిఖీ**

**-ప్రీతం ను సన్మానించిన ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామకృష్ణ**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**

తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నగిరిగరి ప్రీతం గురువారం జూలూరుపాడులో పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలో దళిత బంధు పథకం ద్వారా లబ్ధిపొంది నిర్వహిస్తున్న షాపులను తనిఖీ చేసారు. షాపు నిర్వాహకులను వ్యాపార వృద్ధిపై పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులు సరైన రీతిలో నిర్వహించుకుం టున్నారా..లేదా... నివృత్తి చేయడం కొరకు తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో దళితుల అభివృద్ధి కాంక్షిస్తూ పలు పథకాలు రూపొం దించడం జరుగుతుందని పేర్కొన్నారు. తద్వారా దళిత ప్రజలు అభివృద్ధి పొందే లాగా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మొదటిసారిగా భద్రాద్రి జిల్లా పర్యటనకు విచ్చేసిన నగరిగరి ప్రీతం ను జూలూరుపాడు



మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు మోదుగు రామకృష్ణ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, ఓబీసీ మండల అధ్యక్షుడు ఆర్కె నాయుడు, మండల నాయకులు పోతురాజు నాగరాజు, మెంతుల కృష్ణ, ఇల్లంగి గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## సోసైటీ చైర్మన్ పాండురంగారావు ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**

జూలూరుపాడు సొసైటీ నూతన చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన కొమ్మినేని పాండురంగరావు ను జిల్లా కాంగ్రెస్ యువజన నాయకులు దుద్దుకూరి సుమంత్ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్బంగా సుమంత్ మాట్లాడుతూ సహకార సంఘ కార్యాలయాన్ని ఆదర్శ వంతంగా అభివృద్ధి చేయాలని,రైతు పంటలకు సొసైటీ ద్వారా ఎరువులు, విత్తనాలు సకాలంలో అందేవిధంగా చూడాలని కోరారు. ప్రస్తుతం రైతులకు యూరియా కొరత ఉందని,యూరియా ను సంవృద్ధిగా దిగుమతి చేయించి కొరత లేకుండా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాళ్లూరి వెంకటేశ్వరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు కొమ్మినేని కృష్ణమూర్తి, సిపిఐ సీనియర్ నాయకులు పొన్నేకంటి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ కళ్యాణపు నరేష్, మాజీ సర్పంచ్ బానోత్ నర్సింహారావు, తూము కోటయ్య, కాళ్లూరి ప్రవీణ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గాదె కృష్ణయ్య, జవ్వాది వీరయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల హరీష్, వేల్పుల గోపాలకృష్ణ, మద్దిబోయిన నాగరాజు, యల్లంకి తిరుపతిరావు, యల లంకి రవి, ఆనంగంటి ధనమయ్య, వేల్పుల శివరామకృష్ణ, దొప్ప సత్యం, పొనుగుపాటి వీరభద్రం, డంగు, బోడ హరిబాబు, పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలందరూ కేవైసీ చేయించుకోవాలి..!

**ఏపీవో శ్రీ రాణి.**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగం గా కూలీలు తమ ఆధార్ కార్డులను తమ జాబు కార్డుతో కేవైసీ చేసుకోవాలని కామేపల్లి మండల ఏపీవో శ్రీ రాణి అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విధానంలో భాగంగా కూలీలందరూ తప్పకుండా కేవైసీ చేయించుకోవాలని. జాబు కార్డు లు కలిగిన కూలీలందరూ తమ యొక్క కేవైసీ నమోదు ప్రక్రియ కోసం ఆధార్ కార్డు జాబు కార్డు తదితర వివరాలతో గ్రామపంచాయతీల వద్ద ఉపాధి హామీ అధికారులతో కేవైసీ చేయించుకోవాలని ఆమె అన్నారు. కేవైసీ నమోదు ప్రక్రియ కోసం ఎస్ ఆర్ ఈ జి ఏ మొబైల్ మానిటరింగ్ సిస్టం అనే యాప్ ను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని కూలీలకు సంబంధించిన వివరాలను అందులో నమోదు చేస్తారని ఈ విధానంలో పారదర్శకత పెరిగి ఒక జాబు కార్డు పై మరొకరు పని చేసే విధానానికి స్వస్తి పలకవచ్చని ఆమె అన్నారు.

## సోసైటీ నూతన చైర్మన్ కును సన్మానించిన పాత్రికేయులు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**



జూలూరుపాడు సోసైటీ నూతన అధ్యక్షునిగా బాధ్య తలు స్వీకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని పాండురంగారావు కు జూలూరుపాడు మండల పాత్రికేయులు శుభాకాంక్షలు తెలిపారు.మండలంలోని సొసైటీ చైర్మన్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి, మిఠాయి తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసిఎస్ )డైరెక్టర్ గా విశేష అనుభవం ఉన్న వ్యక్తి గా కొమ్మినేని గొప్ప రికార్డ్ ను తన సొంతం చేసుకున్నారని, మూడు దాఫాలుగా డైరెక్టర్ గా అనుభవం కలిగిన వ్యక్తికి అధ్యక్ష పదవి దక్కడం అభినందనీయమని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో మోదుగు ప్రభాకర్, ఆదాం,షేక్ సిద్ధిఖ్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు జీతాలు అందజేయాలని ఎంపీఓ కు వినతిపత్రం



**వైరా రూరల్(సూర్య న్యూస్):-**

గ్రామపంచాయతీ కార్మికుల జీతాలను తక్షణమే అందజేయాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులతో కలిసి గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీఓ రాజేశ్వరి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికుల మండలాధ్యక్షుడు ఆళ్ళ శ్రీను మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల వేతనాలు నెల నెల సక్రమంగా ఇవ్వకపోవడంతో కార్మికులు వారి కుటుంబాలు రోడ్డు మీద పడే ప్రమాదం ఉందన్నారు.అడ్డాల మీద కూలీలకు ఇస్తున్న వేతనం కూడా పంచాయతీ కార్మికులకు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. అనంతరం ప్రతి గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులందరూ ఇన్సూరెన్స్ రెన్యువల్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు తేళ్లూరు రాజేష్, నాగుల్ మీరా ఉన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహకరించండి...

**-ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు..**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**



శ్రీ భ్రమరామ సమేత మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. గురువారం అయిన రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు తో కలిసి హైదరాబాదులోని సెక్రటేరియట్ లోని మంత్రుల కార్యాలయంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశానుసారం మండల, ఆలయ అభివృద్ధికి సహకరించాలని మంత్రులను కోరారు. మండలాభివృద్ధికి ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం తరఫున సహకరిస్తామని వారు తెలియజేశారని తెలిపారు.

## యూరియా కొరతతో రైతులు గోస పడుతున్నారు

**- బీజేపీ మండల అధ్యక్షులు జుబ్బురు రమేష్**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -**





యూరియా కొరతతో రైతులు గోసపడుతున్నారని ర్టీ మంబిజెపి పాడల అధ్యక్షులు జుబ్బురు రమేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న రైతులు యూరియా కోసం బారులు తీరటం విడ్డూరంగా ఉందని, రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమెందని విమర్శించారు. రేవంత్ సర్కార్ పై రైతులు తీవ్రంగా అసంతృప్తితో ఉన్నారని, రాష్ట్రంలో ఎ ఎన్నికలు జరిగినా రేవంత్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి రైతులు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి పార్టీ నీ ఆదరించాలని ప్రజల పక్షాన సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## గ్రామ పాలన అధికారులు వచ్చేస్తున్నారు..!

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఎప్పుడు డే ప్పుడా అని ఎదురుచూస్తున్నా గ్రామ పాలన అధికారులు ( జిపిఓ ) నియామ కాలకు ప్రభుత్వం సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా మెరిట్ ప్రాతిపదికన కౌన్సిలింగ్ ద్వారానియామకాలు చేపట్టింది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేసింది. ముఖ్యంగా సొంత మండలం సొంత నియోజకవర్గంలో నియమించరాదని నిబంధనలు విధించింది. వీరికి క్లస్టర్ల వారిగా బాధ్యతలు అప్పగించనున్నారు. రెవిన్యూ వ్యవస్థ ప్రతిష్ఠానికి ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ పరిపాలన అధికారులను నియమించింది. భూభారతి చట్టం ప్రతిష్టంగాఅమలు కొరకు జిపి వో లను ప్రభుత్వ నియమించింది.

# సీతారాంపురంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -** మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు ఆదినారాయణ గురువారం నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మలను త్వరగతిగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ క్రమంలోనే ఎన్ఆర్ఐజీఎస్ లో జరుగుతున్న పనులలో భాగంగా ఆయన మొక్కలు నాటారు. అనంతరం అదే గ్రామంలో ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందిన జల్లిపల్లి రంగారావు నివాసానికి వెళ్లి మృతుడు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే తోపాటు గ్రామ శాఖ అధ్యక్షులు జల్లిపల్లి కిషోర్,జల్లిపల్లి పుల్లయ్య, మాజీ సర్పంచ్ వేపకుంట్ల వెంకమ్మ, మాజీ ఎంపీటీసీ గూడపాటి వెంకటరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకటి శ్రీనివాసరావు, జల్లిపల్లి అప్పారావు,గుర్రాల రాంబాబు, జల్లిపల్లి శ్రీనివాసరావు, సురేష్, తదితరులు ఉన్నారు.

# హోంగార్డ్ పరిశ రామారావుకి ఘన సన్మానం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు ఎండీ మంజూర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు, కళాకారుల మిత్రమండలి తరపున, పదవీ విరమణ సందర్భంగా హోంగార్డ్ పరిశ రామారావు ని పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉద్యోగ జీవితమంతా క్రమశిక్షణ, నిజాయితీతో ప్రజలకు సేవలందించి, పోలీస్ శాఖ అధికారుల ప్రశంసలు అందుకున్న రామారావు , శేష జీవితం కూడా ఆయురారోగ్యాలతో, ఆనందసమృద్ధిగా కొనసాగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షులు బండి లక్ష్మణ్, సీనియర్ ఉద్యమకారులు బుడగం నాగేశ్వరావు, బొల్లం భాస్కర్, పాకాలపాటి కృష్ణయ్య, కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు పి.రోశయ్య, బండి ఎల్లారావు, మాజీ కౌన్సిలర్ ఆరిఫ్ మొహమ్మద్,మెగా ఫ్యాన్స్ అధ్యక్షులు ఎస్ కే ఖాసీం,స్వేరో జిల్లా అధ్యక్షులు కేసరి రవీందర్, అడ్వకేట్ అశోక్, పాస్టర్ మహేష్, రామారావు జూనియర్ గద్దర్, ఎస్ కే బాషా, కట్టా ఐలయ్య, సహచర హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో గురువారంను పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించబడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు.

### శ్రీదేవి శరన్నవరాత్రోత్సవములకు ముస్తాబవుతున్న పెద్దమ్మతల్లి ఆలయం

### ఉత్సవాల విస్తృత ప్రచారం నిమిత్తం బహుళ ప్రచార రథం ప్రారంభం

శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో శ్రీ దేవిశరన్నవరాత్రమహెూత్సవములు ఈనెల 22 నుండి అక్టోబర్ 2 వరకు వైభవంగా నిర్వహించబడును. ఇందులో భాగంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు దేవాలయ ఆవరణలో బహుళ ప్రచారం గూర్చి గ్రామాలలో, పట్టణాలలో వాల్ పోస్టర్లు అంటించుట, కరపత్రములు పంచుట, పెద్ద ప్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేయుటకు ప్రచార రథాన్ని గురువారం ప్రారంభించారు.

### ఈ నెల 15న ఆలయంలో టెండర్ -కం- బహిరంగ వేలములు

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆవరణలో ఈనెల 15న ఉదయం 11.00 గం?ల నుండి దేవస్థానమునకు చెందిన షాపులను, చీరలు ప్రోగుచేసుకునే లైసెన్సుహక్కు, పూలు, పూలదండలు అమ్ముకొనుటకు లీజులు, లైసెన్సుహక్కులు పొందుటకు దేవస్థానం తరపున ప్రోగుచేసిన చీరల అమ్మకము మరియు పాత షాపు నెం-1 లోని బల్లలు, బొమ్మలు, ఇతర వస్తువుల అమ్మకమునకు అమ్మకమునకు సీల్డ్ టెండర్-కం-బహిరంగ వేలం నిర్వహించబడును. ఇతర వివరములకు దేవస్థాన కార్యాలయములో కానీ సంప్రదించాలని కార్యనిర్వహణ అధికారి తెలిపారు.



# డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ ఆధ్వర్యంలో డిపార్ట్మెంటల్ పోటీలు

### ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) -** కొత్తగూడెం ఏరియా డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ) ఆధ్వర్యంలో ఈనెల 12 తేదీ నుండి 14 వరకు జరిగే వివిధ డెపార్ట్మెంటల్ పోటీల వివరములను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 12న కొత్తగూడెం సిఈఆర్ క్లబ్‌లో ఉదయం 10.00గంటలకు బాస్కెట్ బాల్ క్రీడా, 13న గౌతంపూర్ లోని లాన్ టెన్నిస్ కోర్ట్ లో లాన్ టెన్నిస్ క్రీడా, అదేవిధంగా 14న కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్రీడలలో పాల్గొనదలచి ఆసక్తి కలిగిన క్రీడాకారులు స్పోర్ట్స్ కోఆర్డినేటర్ అలాగే సంబంధిత జనరల్ కెప్టెన్ని సంప్రదించుకొని క్రీడలలో పాల్గొనాలని ఈ సందర్భంగా తెలియజేశారు క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, కొత్తగూడెం ఏరియాకి రీజనల్ లెవెల్, కంపెనీ లెవెల్, కోల్ ఇండియా లెవెల్ పాల్గొని అధిక సంఖ్యలో బహుమతులు గెలచి, కొత్తగూడెం ఏరియా ప్రతిభ చూపాలని, అలాగే ఉద్యోగులు ఇటువంటి ప్రమాదాలు (దెబ్బలు) తగిలించుకోకుండా పాల్గొనాలని ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ప్రత్యేక పిలుపునిచ్చారు.

# సొంతింటి పథకం అమలు చేయాలని బ్యాలెట్ ఓటింగ్






### స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న కార్మికులు

### ఓటింగ్ ను అడ్డుకోవడానికి నిరంకుశ పద్ధతులు అవలంబించిన సింగరేణి యాజమాన్యం

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి వ్యాప్తంగా సిఐటియు నిర్వహిస్తున్న సొంత ఇంటి పథకం అమలు కోసం బ్యాలెట్ ఓటింగ్ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సొంత ఇల్లు కావాలని కోరుకుంటున్నారని సింగరేణి కాలరేస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం పివికే గనిలో నిర్వహించిన బ్యాలెట్ ఓటింగ్ లో సింగరేణి బొగ్గు బావుల వద్ద ,అధికారుల కార్యాలయాల వద్ద గని కార్మికులు పాల్గొని అధిక అధిక సంఖ్యలో కార్మికులు, అధికారులు పాల్గొన్నారన్నారని తెలిపారు. యాజమాన్యం నిరంకుశంగా ఈ కార్యక్రమం అమలు జరగకుండా ఉండడానికి క్రింద సాయి అధికారులకు గేటు బయటనే నిర్వహించాలని ఎన్ని ఆంక్షలు విధించి ఆదేశాలు జారీ చేసినప్పటికీ కార్మికులు దీనిని పూర్తిగా విస్మరిస్తూ ఓటింగ్లో పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు , సింగరేణి కోల్ బెల్ట్ ఏరియా ప్రభుత్వ ప్రజాప్రతినిధులు సొంతింటి పథకం అమలు చేస్తామని హామీలు ఇచ్చినప్పటికీ ఏమాత్రం కూడా చిత్త శుద్ధితో వ్యవహరించలేదని దీనికి నిదర్శంగా గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలలో ఉన్న కార్యకర్తలు ఓటింగ్లో పాల్గొన్నారని తెలిపారు. కార్మికుల అభిప్రాయాన్ని మరో మారు సింగరేణి యాజమాన్యం దృష్టికి ప్రజా ప్రతినిధులకు ఈ ఓటింగ్ ద్వారా కార్మికులు ఏమి కోరుకుంటున్నారో వారి అభిప్రాయాన్ని ఈనెల 15వ తేదీన సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద ఫలితాన్ని బహిరంగ పరుస్తామని తెలిపారు. కొత్తగూడెం ఏరియాలో అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలో బ్యాలెట్ ఓటింగ్ విజయవంతమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై వెంకటేశ్వరరావు, ఎలగొండ శ్రీరామమూర్తి, గడల నరసింహారావు, లిక్కి బాలరాజు,భూక్యా రమేష్, కార్తిక్ , సంపత్, బాలరాజు, నందిపాటి రమేష్ , పి.వి. లక్ష్మీనారాయణ, , ఆనందరావు, నునావత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు సీఈఓను వెంటనే నియమించాలి

### మైనారిటీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా



**కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈఓ ను వెంటనే నియమించాలని మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ. యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. హైకోర్టు ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం సీఈఓ గా విధులు నిర్వహిస్తున్న అసదుల్లాను తొలగించి నెల గడిచిందని అయినప్పటికీ, ప్రభుత్వం నేటి వరకు నూతన సీఈఓ ను నియమించలేదని, దీని కారణంగా వక్ఫ్ బోర్డులో పాలన గాడి తప్పుతుందన్నారు. వక్ఫ్ భూముల కబ్జాదారుల పిర్యాదులు జీతాభత్యాలు, పెన్షన్లు మరియు ఇమాం, మౌజన్ ల గౌరవ వేతనాల వంటి పలు పరిపాలనా అంశాలు స్తంభించిపోయినాయని, సీఈఓ లేని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల నుంచి వస్తున్న పిర్యాదుదారులు వెనుతిరిగి వెళ్లవలసి వస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వక్ఫ్ బోర్డు సీఈఓ గా ఐఏఎస్ స్థాయి అధికారిని నియమిస్తే వక్ఫ్ బోర్డ్ పాలన గాడినపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 12, సెప్టెంబర్, 2025

## లంబాడీలపై జరుగుతున్న అసత్యా ప్రచారాలకు నిరసనగా ఆత్మగౌరవ శాంతి ర్యాలీ



**దమ్ముపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** లంబాడీల పై జరుగుతున్న అసత్య ప్రచారాలకు నిరసనగా మండల లంబాడి సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆత్మగౌరవ శాంతియూత ర్యాలీ మండల కేంద్రం నుండి మందలపల్లి క్రాస్ రోడ్డు వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా లంబాడి (బంజారాల ) తెగకు జరుగుతున్న అన్యాయానికి కుల సమస్యల పరిష్కారం కోసం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భగవాన్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మాజీ సర్పంచ్ ఆంగోతు బాలాజీ, మల్కారం మాజీ సర్పంచ్ కునుసోతురూప్ సింగ్, నాగుపల్లి మాజీ సర్పంచ్ లు ఇస్లావతు శ్రీనివాసరావు, ఇస్లావతు పెంటూ, మల్కారం మాజీ సర్పంచ్ కునసోతు చిట్టిబాబు, మాజీ ఎంపీటీసీలు వసంతరావు, భాస్కరరావు, ఆంగోతు సర్వేశ్వరరావు,లకావత్ నాగేశ్వరరావు, ఆంగోతు రవీంద్ర, లకావతు రాజారావు, లకావత్ వెంకటేశ్వరరావు, ఇస్లావత్ నాగేంద్రరావు, లోనావతు వసంతరావు, పాద్య గోపాలకృష్ణ, లకావత పుల్లయ్య,పాద్య నాగేశ్వరరావు, తదితర బంజారా సోదరులు పాల్గొన్నారు.

## యస్.సి.కార్పొరేషన్ చైర్మన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర నాయకులు

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్ )–** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాదిగ జే.ఏ.సి. జిల్లా అధ్యక్షులు గద్దల రమేష్ ఇంటికి గురువారం తెలంగాణ రాష్ట్ర యస్.సి. కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం విచ్చేసారు. ఈ క్రమంలో గద్దల రమేష్ ఆధ్వర్యంలో మాదిగ జే.ఏ. సి.రాష్ట్ర నాయకులు మోదుగు జోగారావు, సిద్దెల తిరుమలరావు, దేపంగి వెంకటరమణ తదితరులు కలిసి యస్.సి. కార్పొరేషన్ చైర్మన్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏజన్సీ ప్రాంతంలో జీ.ఓ.03 కొట్టివేసిన సందర్భంలో, జరగబోయే లోకల్ ఎన్నికలలో యస్.సి.వర్గీకరణ అమలు చేసి,మాదిగలకు 9% రిజర్వేషన్ అమలు విధంగా విధంగా కృషి చేయాలని నగరి ప్రీతంను కోరారు.

## ఈనెల 12న సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ధర్మ సోత్ పవన్ కళ్యాణ్ నాయక్



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) :** సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమము 2025 ఈనెల 9 తేదీ నుండి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలో జరుగుతుందని పాల్వంచ మండల అధ్యక్షులు సేవాలాల్ సేన పాల్వంచ మండల అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తెలిపారు.దీనిలో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపన ఈనెల 12వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు సేవాలాల్ సేన ఆవిర్భావ దశాబ్ది జెండా ఆవిష్కరణ కార్యక్రమము జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ తో పాటు రాష్ట్ర కమిటీ ముఖ్య నాయకులు తప్పనిసరిగా పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన ఆవిర్భావ ఆశ్యకత, నేపథ్యం, నాటి నుండి నేటి వరకు పోరాడి సాధించిన విజయాలు, లంబాడీల ను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని చేస్తున్న బోగస్ ప్రచారాన్ని తోపాటు వాటి వెనుక దాగి ఉన్న రాజకీయ కార్పోరేట్ శక్తుల కుట్రలు కుతంత్రాలపై చర్చించనున్నట్లు తెలిపారు.కావున సేవాలాల్ సేన కుటుంబ సభ్యులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ప్రతిష్టాత్మక గ్రీన్ లీడర్ షిప్ అవార్డుకు ఎంపికైన కే టీ ఆర్

### శుభాకాంక్షలు చెప్పిన కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)–** గ్రీన్ లీడర్‌షిప్ అవార్డుకు ఎంపికైన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కృష్ణ దంపతులు ఒక ప్రకటనలో శు భాకాంక్షలు తెలిపారు. స్థిరమైన పాలన, పర్యావరణ పరిరక్షణలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ప్రతిష్టాత్మక 'గ్రీన్ లీడర్‌షిప్ అవార్డు 2025'కి ఎంపికయ్యార న్నారు.ఈ నెల చివర్లో అమెరికాలోని న్యూయార్క్‌లో ఈ అవార్డును రామన్న అందుకోనున్నారని తెలియజేసారు. ఈ అవార్డు ప్రధానోత్సవం ఈనెల 24న న్యూయార్క్‌లో జరిగే 9వ ఎన్ వై సీ గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్ సందర్భంగా జరుగుతుంద న్నారు. గ్రీన్ మెంటర్స్ అనే సంస్థ ఈ గుర్తింపు గురించి అధికారికంగా కేటీఆర్ కు తెలియజేసిందని వివరించారు.

## కొత్తగూడెం నుండి బెల్గావి ఎక్స్ప్రెస్, కాజీపేట రైళ్ళను పునరుద్ధరించాలి

### మణుగూరు నుండి తిరుపతికి, షిరిడీకి ప్రత్యేక రైలు నడపాలి

### కాకతీయ ఎక్స్ప్రెస్ ను కొత్తగూడెం నుండి మణుగూరు వరకు పెంచి నడపాలి

### సౌత్ సెంట్రల్ రైల్వే ఏవోకు వినతిపత్రం అందించిన వై శ్రీనివాస్ రెడ్డి



**కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ప్రాంత రైల్వే సమస్యలను పరిష్కరించాలని కొత్తగూడెం నుంచి బెల్గావి ఎక్స్ ప్రెస్ ను గతంలో రద్దు చేశారని ఆ రైలును తక్షణం పునరుద్ధరించాలని సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ డి.ఆర్.యు.సి.సి. మెంబర్ వై.శ్రీనివాసరెడ్డి కోరారు. గురువారం సౌత్ సెంట్రల్ రైల్వే బి డి సి ఆర్ రోడ్ ఏవోగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాజేంద్ర బాబును వై.శ్రీనివాసరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి సాల్వతో పుష్పగుచ్చాలు అందించి సత్కరించి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి సమస్యలను వివరిస్తూ కాజీపేట నుండి కొత్తగూడెం వరకు రైలును తక్షణం పునరుద్ధరణ చేయాలని విజ్ఞప్తి చేశారు.కాకతీయ ఎక్స్ప్రెస్ ట్రైన్ గతంలో మణుగూరు వరకు నడిపారని దానిని ప్రస్తుతం కొత్తగూడెం వరకు మాత్రమే నడుపుతున్నారని తిరిగి మణుగూరు వరకు పెంచి నడపాలని కోరారు. డోర్నకల్ నుండి కొత్తగూడెం వరకు మంజూరైన డబ్లింగ్ రైల్వే లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని తద్వారా కారేపల్లిలో రెండవ ప్లాట్ ఫామ్ కొత్తగూడెంలో మూడో నెంబర్ ప్లాట్ ఫామ్ నిర్మించాలని కోరారు. కొత్తగూడెం కేంద్రం నుండి అటు కొవ్వూరు రైల్వే లైను ఇటు భద్రాచలం మీదగా ఛత్తీస్ గడ్ కీరండోల్ వరకు రైల్వే లైన్స్ పూర్తి చేయడం ద్వారా కొత్తగూడెం కేంద్రంగా రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని తద్వారా కొత్తగూడెం ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు. అదేవిధంగా కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి నిర్మాణ పనులు నత్త నడకగా నడుస్తున్నాయని వీటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రయాణికులకు ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని విన్నవించారు. కొత్తగూడెం నడిబొడ్డున ఉన్న ప్రగతి మైదాన్ రాజీవ్ పార్క్ వద్ద గతంలో రైల్వే ట్రాక్ పై ఉన్న దారిని మూసివేశారని దీనివలన మార్నింగ్ వాకర్సు పాదాచారులు, టూ వీలర్స్ మీద వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణం ఈ దారిని ఏర్పాటు చేయాలని కోరారు. తెలిపిన రైల్వే సమస్యలను ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి ద్వారా సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులతో పాటు ఇండియన్ రైల్వే అధికారులకు, కేంద్ర ప్రభుత్వ పెద్దలకు పలుమార్లు విన్నవించడం జరిగిందని వివరించారు. సమస్యల పై స్పందించిన రైల్వే అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ తప్పనిసరిగా రైల్వే సమస్యలను పరిష్కరిస్తామని కాకతీయ ట్రైన్ మణుగూరు వరకు పెంచి నడుపుతామని, కొత్తగూడెం రైల్వే స్టేషన్ పనులు, త్వరగా పూర్తి చేపిస్తామని, బెల్గావి కాజీపేట రైళ్ల పునరుద్ధరణ కోసం కృషి చేస్తామని, కొత్తగూడెం రాజీవ్ పార్క్ వద్ద దారి ఏర్పాటుకు పరిశీలన చేసి వాకర్స్ పాదాచారులు, టూ వీలర్స్ వెళ్లే విధంగా దారి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను సన్మానించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ



**సుజాతనగర్, సూర్య (మేజర్ న్యూస్)–** ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతమ్ ను టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు గురువారం ఘనంగా సన్మానించారు. జిల్లా పర్యటనకు వచ్చిన కార్పొరేషన్ చైర్మన్ ప్రితమ్ సుజాతనగర్ లోని నాగా సీతారాములు ఇంట్లో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రితమ్ ను శాలువాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రీతమ్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమములో ఎస్ సి సెల్ రాష్ట్ర కన్వీనర్,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పతి కుమార్,ఖమ్మం జిల్లా ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షులు బొందయ్య, ఎస్ సి సెల్ నాయకులు గద్దల. రమేష్ తదతరులు పాల్గొన్నారు.

## ప్రాణాలకు తెగించి నీళ్లలో ఈదుకుంటూ వెళ్లి విద్యుత్ పునరుద్ధరణ



### విద్యుత్ సిబ్బంది సాహసాన్ని అభినందించిన ఎస్.ఈ, ఏఈ

### 15 అడుగుల నీటి లోతులో ఉన్న విద్యుత్ స్తంభంపై మరమత్తులు

**చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని మద్దుకూరు ప్రాజెక్టులో చంద్రుగొండ సెక్షన్ 1 చంద్రుగొండ ఎస్ఎస్, మద్దుకూరు ఎస్ఎస్ మధ్య 33 కేవీ స్టాండ్ బై ఫీడర్‌లో ఇన్సులేటర్ విఫలమైంది. దీంతో మండలంలో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ఇప్పటికే అధిక వర్షాలతో ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండు కుండ గా మారింది. దీంతో విద్యుత్ స్తంభం 15 అడుగుల మేర నీటితో నిండి పోయింది. అయినా కూడా తమ ఆపదను లెక్క చేయకుండా విద్యుత్ శాఖ సిబ్బంది సాహసాన్ని ప్రదర్శించి 15 అడుగుల నీటిలో ఈదుకుంటూ వెళ్లి విద్యుత్ సమస్యను పరిష్కరించి సరఫరాను పునరుద్ధరించారు. ప్రమాదం అని తెలిసిన కూడా ప్రజలకు ఇబ్బందులు కలగకూడదన్న సంకల్పంతో సబ్ ఇంజనీర్ నితిన్ రెడ్డి, లైన్ మెన్ సతీష్, లైన్ ఇన్స్పెక్టర్ తులసీరామ్, అసిస్టెంట్ లైన్మెన్ జీవన్, హెల్పర్స్ ప్రసాద్, తన్వీర్, సహా ఇతర సిబ్బంది ప్రాణాలకు తెగించి ప్రాజెక్టులో



ఈదుకుంటూ స్తంభం వద్దకు చేరుకున్నారు. కరెంటు స్తంభంపైకి ఎక్కి మరమ్మతులు పూర్తి చేసారు. సిబ్బంది చేసిన సాహసానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్.సి మహేందర్, ఏఈ ఎంఎల్ నర్సింహారావు, ఇతర అధికారులు, స్థానిక మండల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, విద్యుత్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.



# ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000/-లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి

-ఆశా వర్కర్ల సమస్యలపై ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా
-కాంగ్రెస్ సర్కార్ ఆశ వర్కర్లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి
-పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలని
-సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్,కళ్యాణం వెంకటేశ్వరరావు డిమాండ్

ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్

సెప్టెంబర్ 11 ఖమ్మం నగరం ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని ఆశ వర్కర్లకు పర్మినెంట్ చేయాలని ఆలోపు మిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్, కళ్యాణం వెంకటేశ్వరరావు లు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. బిఆర్ఎస్ కంటే మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని ఆశాలకు వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఆశాల ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ ఆశాల సమస్యలు మాత్రం నేటికీ పరిష్కారం చేయలేదు. ఈ కాలంలో ఆశాలకు ఫిక్సిడ్ వేతనం రూ.18,000/- లు నిర్ణయం చేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా ఉన్నతాధికారులకు మరియు జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేలకు మంత్రులకు ఆశాలు అనేకసార్లు వినతిపత్రాల ద్వారా విజ్ఞప్తులు చేశారు. ఇప్పటికీ నిరంతరం నిరసనలు, పోరాటాలు నిర్వహిస్తున్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం చలనం లేనట్లు వ్యవహరిస్తున్నదని అన్నారు గతంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు






కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందని హామీలను అమలు చేయమంటే ఇచ్చిన మాటలు హామీలను మర్చి బడ్జెట్ లేదని తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ఆశాల కడుపు నింపే విధంగా పారితోషికాల కాకుండా ఫిక్స్ వేతనాలు నిర్ణయించి కనీస వేతనం 18000 మరియు ఇతర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని లేనియెడల ఆశాలు అసెంబ్లీని ముట్టడించడానికి సిద్ధమవుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.రమ్య, జిల్లా ఉపేందర్, శీలం నర్సింహారావు, జిల్లా నాయకులు నవీన్ రెడ్డి, వీరన్న ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె.మంగమ్మ, బి.అమల నాయకులు రమణ,సమాదానం, నాగమణి,కమల,రాణి, సరోజిని, జ్యోతి, సాహిబీ, ఝాన్సీ పాల్గొన్నారు.

# 15 న ముగ్గురు మంత్రుల ఇండ్ల ముందు అంగన్వాడీల ధర్నాలను జయప్రదం చేయండి:

-పి.జయలక్ష్మి అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి
-అంగన్వాడీ కేంద్రాలకు దసరా సెలవులు ప్రకటించాలి", -ప్రీ ప్రైమరీ మాకే ఇవ్వాలి"
- నిర్బంధాలెదురైన 25 న చలో సెక్రటేరియట్"

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

సెప్టెంబర్11 ఖమ్మం నగరం సిఐటియు అనుబంధ అంగన్వాడీ టీచర్స్ %డ% హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా ఖమ్మంజిల్లాలో గల ముగ్గురు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు ల ఇండ్ల ముందు ఈ నెల 15న అంగన్వాడీలు ధర్నాలు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతరాజు జయలక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మం నగరంలోని మంచికంటి మీటింగ్



హాలులో జిల్లా అధ్యక్షురాలు పి.రమ్య అధ్యక్షతన జరిగిన అంగన్వాడీ యూనియన్ జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొన్న జయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ఇస్తున్న మాదిరిగానే అంగన్వాడీ లకు దసరా సెలవులు ప్రకటించాలని, ప్రీ ప్రైమరీ, పి.ఏం.శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించాలని, బోధనా బాధ్యత అంగన్వాడీ ఉద్యోగులకు కల్పించాలని ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేస్తూ ఒకే ఆన్లైన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని 5జి నెట్వర్క్ కలిగిన మొబైల్ ఫోన్లు ఇవ్వాలని కాంగ్రెస్ మానిఫోస్టో లో పెట్టిన అంగన్వాడీల వేతనం 18 వేలు పి.ఎఫ్.అమలు చేయాలని ఐసిడిఎస్ మంత్రి హామీ ప్రకారం 24 రోజుల సమ్మె కాలం వేతనాలు ఇవ్వాలని రిటైర్మెంట్ జిఓ 8ను సవరించి పెంచిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ తక్షణమే అమలు చేయాలని 3నెలల పీఆర్సీ,మినీ టీచర్స్ కు 11నెలల ఏరియర్స్ చెల్లించాలని రిటైర్మెంట్ అయిన వాళ్ళకు 10 నెలల సిబిఈ బకాయిలు వెంటనే చెల్లించాలని ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ సెప్టెంబర్ 25 న చలో సెక్రటేరియట్ జరుగుతుందని ఎన్ని నిర్బంధాలు ఎదురైనా హైదరాబాద్ కు తరలి రావాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 8 న రాష్ట్ర వ్యాప్త సమ్మె,జిల్లా కేంద్రాలలో 5 కిలోమీటర్లు పాదయాత్రలు చేయాలని 17నుండి ఫోన్లు అధికారులకు ఇచ్చేసి రిజిస్టర్స్ లో రాస్తూ ఆన్లైన్ సమ్మె నిర్వహించాలని రాష్ట్ర కమిటి నిర్ణయించినట్లు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో: అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సుధారాధ, పాపారాణి, నాగమణి, ప్రమీల, రమ, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మా విష్ణు, కళ్యాణం వెంకటేశ్వరరావు, పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, చలమాల విఠల్ రావు,శీలం నరసింహారావు, మల్లూరు చంద్రశేఖర్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన మతిస్థిమితం లేని యువతి

-సాగర్ కాలువలో కనిపించిన మృత దేహం

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



మతిస్థిమితం సరిగ్గా లేని యువతి కాలువలో పడి మృతి చెందిన ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం కొండ్రు పాడు గ్రామానికి చెందిన మతిస్థిమితం కోల్పోయిన యార్లగడ్డ లావణ్య(30) ప్రమాదవశాత్తు బుధవారం ఉదయం సాగర కాలువలో పడి మృతి చెందింది. బుధవారం ఉదయం నుండి లావణ్య జాడ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు ఎటు వెళ్లిందోనని ఊరంతా గాలించారు. గురువారం సాయంత్రం కొండ్రుపాడు సమీపంలోని సాగర కాలవలో మృతదేహం కనిపించింది. వియ్యం బంజర పోలీసులు మృతదేహాన్ని పెనుబల్లి ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు.

# ఖమ్మం నగరం లో స్థానిక సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలి

- లేనియెడల ఎక్కడికక్కడికి పాలకవర్గం నాయకులను నిలదీస్తాం, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి షేక్ నాగులమీరా, కూరపాటి శ్రీనివాస్.







ఖమ్మం (సూర్య బ్యూరో): రిక్కా బజార్ రోడ్ నిర్మాణం కరెంట్ సైడు కాలువలు డ్రైనేజీ సమస్యలకై నగరపాలక సంస్థ తక్షణమే స్పందించాలి, సీపీఎం సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ వంజాకు లక్ష్మీనారాయణ, వన్ టౌన్ మండల కమిటీ సభ్యులు నాగిశెట్టి యాదగిరి, గట్టు గిరిధర్,స్థానిక వన్ టౌన్ ప్రాంతం కుమ్మరి బజార్ నాగిశెట్టి యాదగిరి అధ్యక్షన సిపిఎం 25 డివిజన్ శాఖ సమావేశం జరిగింది స్థానిక సమస్యలు ఇతర కొన్ని ప్రజా శ్రేష్ఠమైన అంశాలు సర్వే చేసి పరిష్కారం మార్గాలుగా వెళ్లాలి అని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా స్థానిక సమస్యలపై అజెండా పెట్టుకొని ముందుకు పోవాలని నిర్ణయించడం జరిగింది. అనంతరం రిక్కా బజార్ ఏరియా పరిధిలో లోని అంబ భవాని గుడి లైన్ రోడ్ కరెంట్ సైడు కాలువలు నిర్మాణ పనులు అస్త వేస్తంగా ఉన్నాయి అక్కడ ప్రజలు కూడా సరైన వసతులు కూడా అందడం లేదు ప్రజల అభిప్రాయపడ్డారు తక్షణమే నగర పాలక సంస్థ స్పందించాలని సిపిఎం కమిటీ సభ్యులు నిరసన తెలియజేయడం జరిగింది. సీనియర్ నాయకులు వంజాకు లక్ష్మీనారాయణ నాగిశెట్టి యాదగిరి గట్టు గిరిధర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం ప్రారంభం అయి చాలా రోజులు అవుతుంది ఇక్కడ పరిస్థితి దయనీయ స్థితిలో ఉన్నది తక్షణమే నగరపాలక కమిషనర్ స్పందించాలని తెలియజేశారు. అదేవిధంగా ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి నాగులు మీరా, సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ సభ్యులు కురపాటి శ్రీనివాస్, మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ఎక్కడ ఏ విధమైన సమస్య ఉన్న ప్రజలకు ఇబ్బందికర వాతావరణం సృష్టించిన స్థానిక సమస్యలు ఇతర కరెంటు అండర్ డ్రైనేజీ తదితర అంశాల్లో స్పందించకపోతే పాలకవర్గం నాయకులనీ ఎక్కడికక్కడ రానున్న రోజుల్లో నిలదీస్తామని కూడా ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ 25 డివిజన్ కమిటీ సభ్యులు బెండరపు రవి, భసిపొంగు అనసూయ, వెలిశెట్టి ఉష, సూరి శెట్టి పద్మ ,వంగారపు వెంకన్న ,యువజన నాయకుడు ధనలకోట రవి కుమార్ , కుమార్ పాషా తదితరులు పాల్గొన్నారు..